# సర్వేడేటా ఎంట్రీ కీలకమైనది

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**- డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉపముఖ్యమంత్రి**









వరంగల్ బ్యూరో, నవంబర్ 24,(జర్నలిస్ట్ వార్త): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆర్థిక, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశ్వర్లు తో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ంద్ రాజధాని నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధీకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఆయా పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారి%శీ%చిందని, అందుకు సంబంధిత జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన సమాచారాన్ని, ఎన్యుమారెటర్లు స్వయంగా డేటా ఎంట్రీ ఆపరెటర్ల వద్ద ఉండి స్వయంగా ఎంట్రీ చేయించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా చేయించాలని ఏదైనా తేడా వచ్చినట్లు అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో స్టిక్కరింగ్ వేసి సర్వేకు వచ్చిన సమయంలో ఏదేని కారణాలచే ఇంటి సర్వేకు రాలేదు అని భావించిన వారు ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీని సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష లో సీపీఓ గోవింద రాజన్, జడ్పీ సీఈవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**













వరంగల్ బ్యూరో నవంబర్ 24,(జర్నలిస్ట్ వార్త):

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధతో కలిసి గీసుగొండ మండల కేంద్రంలో పాకనాటి సురేష్ వ్యవసాయ క్షేత్రంలో కంబైన్డ్ హార్వెస్టర్ తో కోస్తున్న వరి పంటను పరిశీలించారు. హార్వెస్టర్ ద్వారానే రైతులు వరికోతలు చేస్తున్నందున హార్వెస్టర్ బ్లోయర్ స్పీడ్ 18-20 ఆర్పిఎం ఉండే విధంగా వాటి యజమానులు చూసుకుంటే తాలు, చెత్త పోయి కొనుగోలు కేంద్రాల వద్దకు నాణ్యమైన వడ్లు వస్తాయని తద్వార రైతులకు మంచి ధర రూ: 2830 వస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ఒకేసారి రాకుండా ఒక క్రమ పద్ధతి పాటిచాలని, పీపీసీ నిర్వాహకులు ప్యాడీ క్లీనర్లతో శుభ్రపరిచిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించే విధంగా రైతులు, ఏఈఓ లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.అనంతరం పిఎసిఎస్ గీసుగొండ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్.పత్తి తీస్తున్న రైతులతో మాట్లాడారు. తేమశాతం 8-12 ఉన్న ప్రత్తిని లూజ్ గా మార్కెట్ కు తరలించి, ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం ప్రక్కనే ఉన్న బంతి, మునగ తోటలను కూడా పరిశీలించారు.

రైతులు కూరగాయల తోటలు పండిస్తే తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు.దగ్గరలో నే వరంగల్ నగరం ఉన్నందున డిమాండ్ ను బట్టి కూరగాయల సాగు చేపట్టాలన్నారు. రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంటలు పండించడం కాకుండా విభిన్న పంటల సాగు చేస్తే నేల సారం బాగుపడటమే కాకుండా మంచి లాభాలు కూడా పొంద వచ్చన్నారు.

జిల్లా కలెక్టర్ వెంట, స్థానిక వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు , వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.కావ్య, కో- ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కె. ప్రదీప్, గీసుగొండ ఎఫ్పీఓ సభ్యులు రైతులు ఉన్నారు.